# పరిష్కారమార్గం

లలిత వాళ్ళ ఇల్లు మరుగు దొడ్డి పక్కన. అందులో వసారాను అనుకుని ఒక్కటే గది. అందులోనే జరుగుతున్నది సృష్టి.

జననం, మరణం!

బ్రతికలేక బ్రతుకుతున్న జీవాలకు తప్పనిసరి కాలకృత్యాలు, పూజలు పునస్కారాలు.

తడిసిన కట్టెలతో పొయ్యి రాజేస్తూ పొగల మధ్య చిక్కుకున్న కళ్ళలోంచి కారుతున్న కన్నీరుకు అర్థం కనుపించదు. 'ఎందుకు ఏడుస్తున్నావు?' అని అడిగే వారు అడిగి తమ దారిని తాము పోతూనే ఉన్నారు.

ఉన్న బాధలు చాలవన్నట్లు కలికాలం నేర్పిన దురలవాట్లకు, అభ్యాసాలకు బానిస అయిపోయిన మానవుణ్ణి అదుపులో పెట్టలేని పరిస్థితులు. దారిద్ర్యంతో అలమటించిపోతున్న శరీరాలకు మరి కొన్నితీరని సమస్యలు.

'భగవంతుడా! నువ్వు ఉన్నావా? లేవా?' అని అడిగేవారికి ఆకాశంలో మబ్బుల గర్జన తప్ప ఇంకేమీ వినిపించడం లేదు.

ప్రొద్దున్నే రాఘవరావుగారి మందుల కొట్టుకు బయలుదేరింది లలిత. పొగల మధ్యలోంచి తల దూర్చి, కళ్ళు తుడుచుకుంటూ, "ఈ రోజు బియ్యం తీసుకు రాగలవా?" అని కూతుర్ని బ్రతిమాలుకుంటున్నట్లు అడిగింది శారదమ్మ.

"ఏం, మీ ఆయన ఆర్డర్ జారీ చేశాడా?" అంటూ విసురుగా అడిగింది లలిత. ఆ కంఠంలో తండ్రి అంటే లలిత కున్న ద్వేషం, జుగుప్స, కోపం ప్రతిధ్వనించినట్లైంది. లలితలో వస్తున్న వికృతమైన మార్పులకు భయంతో కంపించిపోయింది శారదమ్మ.

ఇంట్లో రెండు రోజులుగా బియ్యం లేవు. గంజి కాచి పోసి ఇస్తున్నందుకు నారాయణ అరుస్తున్న అరుపులకు ఇంటి పెంకులు కూడా ఎగిరిపోతున్నాయి. ఆ ఇంట్లో ఉన్నదంటూ ఏమీ లేదు. అన్నీ ఏ నాడో బజారుపాలైనాయి. ఇంకా మిగిలి ఉన్నదంటూ ఉంటే మట్టి కుండలు, చిరిగిన చాపలు, విరిగిన నులక మంచం. దాని మీదే నారాయణ కూర్చుని బీడీలు తాగుతాడు. ఒళ్ళు తెలియకుండా తాగి వచ్చి దానిమీదే డొక్కుంటాడు. దగ్గరి కెళ్ళబోతే ఒక తన్ను తన్నుతాడు. ఏమీ పట్టించుకోకుండా మూల కూర్చున్నా, ఒక్కొక్కసారి పులిలా వచ్చి మీద పడి తన పశువాంఛ తీర్చుకుంటాడు. ఇదీ శారదమ్మ ప్రస్తుత వైవాహిక జీవితం. కన్నె వయస్సులో చేసిన తప్పుకి అనుభవిస్తున్న శాపం అనుకుంటుంది శారదమ్మ.

అసలు శారదమ్మకు బోలెడు అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు. అక్కల పెళ్ళి ఎట్లాగో తంటాలుపడి అయిందనిపించాడు గుమాస్తా ఉద్యోగం వెలగబెట్టి, పదిమంది బిడ్డలను సృష్టించి, చివరకు రిటైరుమెంటులో చాలీచాలని పెన్షన్ బ్రతుకు లాగుతున్న తండ్రి. పెద్దక్కకు రెండో పెళ్ళివాడిని, చిన్నక్కకు కుంటి వాడిని భర్తలుగా తేగలిగాడు తండ్రి.

ఇక అన్నయ్యల్లో పెద్దవాడు పెళ్ళి అయిన సంవత్సరానికే వేరే కాపరం పెట్టాడు. రెండో అన్నయ్య జులాయిలా తిరుగుతూ ఏ పనీ చేసేవాడు కాడు. తను అయిదో సంతానం.

నారాయణ తన జీవితంలో ప్రవేశించేటప్పటికి తను రెండు సంవత్సరాలుగా పెళ్ళికి ఎదిగి కూర్చుని ఉంది. తన తరవాత లైనులో మరి ముగ్గురు ఆడపిల్లలు, ఒక తమ్ముడు. తన పెళ్ళి ఏ గుడ్డివాడితోనో తప్పదనే దృఢ నిశ్చయానికి వచ్చేసి ఉంది అప్పటికి.

ఆ రోజు మంచినీళ్ళ బావికి లారీ తోలుకుని వచ్చి ఆపాడు నారాయణ. అప్పుడే బిందె నిండా నీళ్ళు నింపుకుని, నడుము మీద పెట్టుకొని బరువుగా అడుగులు వేస్తున్నది. బిందెలో నీళ్ళతో పాటు పచ్చని యౌవ్వనం చింది కొడుతూంటే, వేసుకున్న జడ ఆమె నడకతో బాటు అటూ ఇటూ ఊగింది. శారదమ్మను చూచి ఈలకొడుతూ, సినిమా పాటపాడుతూ వెంటబడ్డాడు నారాయణ, శారదమ్మ కాళ్ళు వణికినాయి. సర్‌మంటూ కాలు జారింది.

బిందెనీళ్ళు అమాంతం ఒంటిమీద వలకబోసుకుని, చీరె అంతా తడుపుకుని నేలమీద మూతి తిప్పుతూ చతికిలబడిపోయింది శారదమ్మ.

"చ్చ్! చ్చ్!" అంటూ వెక్కిరిస్తూ బిందెలో నీళ్ళు తోడి శారదమ్మకు నవ్వుతూ అందించాడు నారాయణ.

చుట్టూ పచ్చని పొలాలు, చింత చెట్టు కింద బావి, బావి గట్టు మీద తను, నారాయణ— సినిమా కథలోలా మిగిలిపోయారు.

శారదమ్మ ఒంట్లో ఎన్నడూ లేని గిలిగింతలు, పులకరింతలు మొదలైనాయి.

వారం రోజులు ఆ ఊళ్ళోనే తిష్ఠ వేసుకుని శారదమ్మతో ప్రేమ కలాపాలు మొదలు పెట్టాడు నారాయణ. పోజు లిస్తూ సిగరెట్లు కాల్చేవాడు. మెడ చుట్టూ చేతి రుమాలు కట్టుకుని, తన మీదకు పువ్వులు విసిరి తన వాలు చూపులు బదులుగా అందుకునేవాడు. జారిపోతున్న పమిట చెంగును అదేపనిగా తడుముకుంటూ ఆయాస పడిపోయేది శారదమ్మ.

ఒక రోజు చేయి పట్టుకుని గబుక్కున మీదకు లాక్కున్నాడు.

అంతే. పది రోజుల తరవాత కట్టు బట్టలతో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా నారాయణతో లేచిపోయింది శారదమ్మ.

'నీకూ నీ వారు లేరూ, నాకూ నా వారు లేరూ ... తెప్పమీద తేలిపోదాం, పదరా ... చల్ మోహనరంగా!' అంటూ సరదాగా పాడుకుంటూ నారాయణ లారీ తోలుతుంటే గర్వంతో పొంగిపోయింది శారదమ్మ.

దారిలో వస్తూనే అమ్మవారి గుడి దగ్గర లారీ ఆపి పెళ్ళి కూడా అయిందనిపించాడు.

ఒళ్ళంతా పసుపు కుంకుమ, మెడలో పసుపుతాడు, సిగలో మల్లెపువ్వులు, ఆకాశంలో చందమామ, తన నడుము చుట్టూ నారాయణ బలమైన చేతులు— లారీ నారాయణ ఊరు చేరుకుంటూ ఉంటే ఇంకేం కావా లనుకున్నది శారదమ్మ. తియ్యతియ్యని కలలు కంటూ, పెళ్ళంటే రోజాపువ్వుల పాన్పు అనుకుంటూ అతని ఇంట్లో అడుగు పెట్టింది. పువ్వుల్లో దొర్లుతూ, నారాయణ కౌగిళ్ళలో కరిగిపోతూ మత్తుగా రెండు నెలలు గడిచిపోయాయి.

ఉన్నట్లుండి వెధవ డోకులు ప్రారంభమైనాయి శారదమ్మకు. ఈ విషయం నారాయణకు తెలియగానే బిక్కముఖం వేసి చివరకు ఆముదం తాగినట్లు ముఖం పెట్టాడు. తరవాత పక్క ఇంటి సావిత్రమ్మ చెప్పేంతవరకూ తను కడుపుతో ఉన్నట్లు శారదమ్మకు తెలియలేదు. తను త్వరలో తల్లి కాబోతున్నదని సంతోషపడడానికి బదులు 'వెధవ డోకులు పొడుగాను' అంటూ నారాయణ తిట్టుకోవడం మొదలెట్టాడు. ఊళ్ళో మంత్రసానిని అడిగి గర్భం పోవడానికి మాత్రలు తెచ్చి ఇచ్చాడు. నిలువునా నీరుకారిపోయింది శారదమ్మ. అవి మింగడానికి ససేమిరా ఒప్పుకోలేదు. 'మన ప్రేమ పంటను చేతులారా నాశనం చేసుకుంటే మహా పాపం' అంటూ మొత్తుకుంది. ఈ సినిమా డైలాగు నారాయణ బుర్రకు అసలు ఎక్కలేదు! 'ఇదెక్కడి తిక్క నీకు? పిల్లలు కనటానికంటే నిన్ను పెళ్ళిచేసుకుందీ? బిడ్డా పీడా లేకుండా హాయిగా ఉందామంటే వెధవ ఏడుపూ నువ్వూ!' అంటూ అరవడం మొదలు పెట్టాడు. దానితో ఆ ఇంట్లో భార్యా భర్తల మధ్య యుద్ధం ప్రారంభమైంది. నారాయణలో మార్పులు రావడం మొదలు పెట్టాయి. ఒక రోజు బలవంతంగా నోరు తెరిచి మాత్రలు మింగించి ఊరుకున్నాడు.

సాయంత్రంలోగా కడుపులో నొప్పులు ప్రారంభమైనాయి. విపరీతంగా ఎర్ర బట్ట పోయింది. రెండు రోజుల తరవాత గర్భం కూడా పోయింది.

శారదమ్మ కలలన్నీ కూలిపోయినవి. కలలేకాదు, జీవితం కూడా!

శారదమ్మ ఆరోగ్యం బాగా దెబ్బ తిన్నది. ఆకర్షణీయంగా, గుండ్రంగా ఉండే ముఖం పాలిపోయి పీక్కుపోయింది. వంపులతో గిలిగింతలు పెట్టే శరీరం అట్టలా తయారైంది. ఒంట్లో శక్తి లేకుండా పోయింది. నారాయణ దగ్గరకు వస్తే అలసటతో పక్కకు తిరిగి పడుకునేది. ఆ తరవాత కొంతకాలానికి నారాయణ మృగంలా మారిపోయాడు. అర్ధరాత్రి తాగి వచ్చి తన పశువాంఛ బలవంతంగా తీర్చుకోవడం మొదలు పెట్టాడు.

శారదమ్మ మళ్ళీ నెలతప్పింది. ఈసారి నారాయణ "కడుపుతో ఉన్నావా?" అని కూడా అడగలేదు. శారదమ్మకు నెలలు




— ఉమ

నిండుతూ ఉంటే నారాయణ తన అవసరాలు మరోచోట తీర్చుకోవడం అలవాటు చేసుకున్నాడు. ఏమన్నా అడిగితే బూతులు తిట్టి, ఒంటిమీద చేయి చేసుకునే వాడు. నిందు చూలాలు. నోరు మెదపకుండా పడి ఉండడం నేర్చుకుంది. తనకు పసుపు కుంకుమైనా మిగిల్చినందుకు లోలోన సంతోషించింది. "ఎవతివే నువ్వు?" అంటూ తనను నారాయణ బయటకు గెంటనందుకు భగవంతుడికి కృతజ్ఞతలు చెప్పుకుంది. తన కడుపున కొడుకు పుడితే అంతే చాలనుకుంది.

శారదమ్మకు కాన్పు ఇరుగు పొరుగు అమ్మలక్కల సహాయంతో ఇంట్లోనే జరిగిపోయింది. ఆడపిల్ల పుట్టినందుకు శారదమ్మతోబాటు తోటి స్త్రీలంతా పెదవి విరిచారు. లలిత మొట్టమొదటి సారిగా కళ్ళు తెరిచి ఈ జగత్తునే చూచినప్పుడు నలుమూలలా గాఢాంధకారం! ఆ అంధకారంలో లబలబలాడుతున్న స్త్రీ కంఠాలు.

"ఆడముండ పుట్టింది. శనిలా దాపురించింది! నీ ఖర్మలేవే!" అన్నది ఒక కంఠం.

"నవమాసాలూ మోసి కన్నందుకు ఆడపిల్లా?" ఏడుస్తూ పలికింది మరో కంఠం.

"దానిపాటికి అది దాని మొగుడింటికి పోతే నీ గతో?" అంటూ సానుభూతి చూపించింది ఒక కంఠం.

"వడ్లగింజ వేయవే — గుటుక్కు మంటుంది!" కసిగా అన్నది ఒక కంఠం.

"వచ్చే కాన్పుకి మగపిల్లవాడు పుడతాడు. లేవే! దిగులుపడకు!" ఆశతో పలికింది మరో కంఠం!

పుట్టిన పసిగుడ్డుకు వాళ్ళ మాట లేవీ అర్థం కాలేదు.

మళ్ళీ కాన్పు అంటూ శారదమ్మకు పది సంవత్సరాలవరకూ జరగనేలేదు. భర్త ఇచ్చిన సుఖ రోగాలతో ఒళ్ళు మరీ పాడైపోయి కూర్చుంది. నెలలు నిండకుండానే గర్భస్రావాలు మొదలైనాయి!

లలితకు అయిదు సంవత్సరాలప్పుడు నారాయణ ఒళ్ళు తెలియకుండా తాగి లారీ తోలుతూ రెండెడ్ల బండి మీద పెట్టాడు. ఇద్దరి ప్రాణాలు నిలువునా పోయినాయి. లైసెన్సు పోవడమే కాకుండా అయిదు సంవత్సరాలు జైలుకు కూడా వెళ్ళి వచ్చాడు.

మొగుడు లేని ఆడదాన్ని లోబరుచుకోవాలని చుట్టుపట్ల ఉన్న మగ మహారాజులు చాలా ప్రయత్నాలే చేశారు. కిళ్ళీ కొట్టు మస్తాన్ దగ్గరి నుంచి పోస్టుమన్ రత్తయ్య వరకు సహాయం చేస్తున్నట్లే నటించి ఒంటిమీద చేయి కూడా వేయడానికి ప్రయత్నించారు. కానీ, మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరిగిన శారదమ్మ వీళ్ళ కెవరికీ లొంగి పోలేదు. నారాయణ రాకకై పతివ్రతలా ఎదురుచూసింది.

నాలుగు చోట్ల పాచిపని చేసుకుని బ్రతుకు తెరువు నేర్చుకుంది.

లలితను కష్టపడి పెంచి, బడికి కూడా పంపింది. చివరకు తన ఒళ్ళు కూడా బాగు చేయించుకో గలిగింది. "ఈ సారి కొడుకును కంటావులే!" అని డాక్టరమ్మ చెప్పినప్పుడు నారాయణ రాకకై గుండెలు తహతహలాడినవి.

లలితకు పది సంవత్సరాలప్పుడు నారాయణ తిరిగి వచ్చాడు.

అతను జైలునుండి తిరిగి వచ్చిన రోజున శారదమ్మ చేసుకున్న సంబరం ఇంతా అంతా కాదు. తన మొగుడు తిరిగి వచ్చాడని అందరికీ తెలియాలని పసుపు కుంకుమ ఇరుగు పొరుగులకు పంచి పెట్టింది. ఈ వేడుకలన్నీ ఎందుకో అర్థం కాని లలిత వింతగా చూస్తూ ఉండిపోయింది.

శారదమ్మ సంబరం అంతా నారాయణ తిరిగి వచ్చిన కొద్ది రోజులకే పటాపంచలు అయినది. మళ్ళీ లారీలు నడపడానికి నారాయణ వద్ద 'డ్రైవింగ్ లైసెన్సు' లేదు. వేరే పని చేయనని నారాయణ మొండికేసి ఇంట్లోనే తిష్ట వేసుకొని కూర్చున్నాడు. మరి కొద్ది రోజులకే తాగడం కూడా మొదలు పెట్టాడు. ఓ రాత్రి వేళ నారాయణ బాగా తాగి వచ్చి, బలవంతంగా తల్లిని 'ఏదో' చేస్తూ ఉంటే తండ్రి అంటే జుగుప్స, ద్వేషం లలిత పసి హృదయంలో నాటుకు పోయినవి. ఆ తరవాత ఆ ఇల్లు ఒక నరకంలా మారిపోవడానికి ఆట్టే రోజులు పట్టలేదు.

ఇంట్లో ఇంత రగడ జరుగుతున్నా, కష్టపడి చదివి స్కూల్ ఫైనల్ పూర్తి చేసింది లలిత. కుట్టుపనులు, టైపు కొట్టడం కూడా నేర్చుకుంది లలిత. ఉద్యోగం ఏదీ దొరక్క పోయినా ఏవో చిల్లర పనులు చేస్తూ నెలకు 40 రూపాయల దాకా సంపాదించి తల్లికి అన్ని విధాల సహాయపడుతున్నది లలిత.

నారాయణ జైలు నుండి తిరిగి వచ్చి పది సంవత్సరాలు దాటినాయి. ఆ పది సంవత్సరాల కాలంలో శారదమ్మకు మూడు కాన్పులు, రెండు గర్భస్రావాలు జరిగినాయి. మూడు కాన్పులకు మగ పిల్లలే పుట్టారు కాని, దారిద్ర్యం వాళ్ళను పొట్టను పోసుకుంది.

శారదమ్మ ఆరోగ్యం మళ్ళీ రోజు రోజుకూ క్షీణించిపోసాగింది. అయినా, తన భర్తకు మాత్రం భార్యగా తన 'డ్యూటీ' మాత్రం మానుకోలేదు. ఇదంతా చూస్తున్న లలితకు అరికాలి మంట నెత్తికెక్కింది.

ప్రతి రోజూ దేవుడి పటానికి పూజ చేసి, మంగళసూత్రం కళ్ళకు అద్దుకుని, పైకి లేచి వచ్చే తల్లిని లలిత అప్పుడప్పుడు అడుగుతూనే ఉంటుంది— "రోజూ దేవుణ్ణి ఏం కోరుకుంటావమ్మా?" అని.

"సుమంగళిగా తీసుకువెళ్ళమని ప్రార్థిస్తాను" అని ప్రతిసారి జవాబు ఇస్తున్న తల్లిని చూస్తే జాలి, కోపం వస్తాయి లలితకు.

సుమంగళి! తల్లి మెడలో వెక్కిరిస్తున్న పసుపుతాడును లాగి బయటకు విసిరి పారేయాలనిపిస్తుంది లలితకు.

"శీఘ్రమే వివాహ ప్రాప్తిరస్తు! దీర్ఘ సుమంగళీభవ!" అంటూ గుడిలో పూజారి తనను చూచినప్పుడల్లా దీవించినప్పుడు కన్నె మనస్సులో తియ్యని కోరికలు పిచ్చిగా పరవళ్ళు తొక్కడానికి బదులు శరీరమంతా కంపరమెత్తిపోయేది లలితకు. ఇప్పుడు గుడికి వెళ్ళాలన్నా భయమే లలితకు. పెళ్ళి! 'పెళ్ళి చేసుకోక పోతే ఏం?' అని అనుకునేది లలిత.

లలితకు రోజు రోజుకు వయస్సు పెరుగుతున్నది. లలిత కింకా పెళ్ళి కాలేదని శారదమ్మకు మరో దిగులు. పెళ్ళికి ఎదిగిన కూతురు ఇంట్లో కళ్ళ ముందు తిరుగుతూ ఉంటే, తనకు ఇంకా కాన్పులు, గర్భస్రావాలు తప్పడం లేదు. ఏదో అపరాధం చేస్తున్నట్లు శారదమ్మ బాధపడుతుంది.

ఆ రోజు లలితకు ఇరవై సంవత్సరాలు నిండాయి. దిన చర్యలో ఎటువంటి మార్పూ లేకపోయినా, మరొక్క ఏడు రానున్నదే అన్న దిగులు మాత్రం మనస్సులో మిగిలిపోయింది. లలితకు రేపంటేనే భయం.

కట్టుకోవడానికి గాలి మేడలు కూడా కరవైన బ్రతుకులు వారివి.

కోరికలు — అవి ఏనాడో పూతలోనే రాలిపోయాయి కదా?

ఒక సారి లలితకు ప్రేమలేఖ వ్రాశాడు మూర్తి. మూర్తి గొప్ప ఇంటి బిడ్డ. నీట్‌గా డ్రెస్ చేసుకుని, స్కూటర్లో ఇటూ అటూ హాయిగా తిరిగేస్తూ ఉంటాడు. ఆ ఉత్తరం చదువుకుని వెర్రిగా కలలు కన్నది లలిత. తన క్లాస్ మేటు విద్యకు కూడా మూర్తి దగ్గర నుండి ప్రేమలేఖ వచ్చిందని తెలియగానే కట్టుకున్న కల లన్నీ ఒక్కసారి కూలిపోయాయి. ఆ క్షణం నుంచీ ఒంట్లో తేళ్ళూ, జెర్రులూ ప్రాకినట్లు అనిపించి మూర్తి వ్రాసిన ప్రేమలేఖను చించి ముక్కలు ముక్కలు చేసింది. మగ పిల్లలు పలకరిస్తేనే చురచురలాడుతూ చూడడం మొదలు పెట్టింది.

రేపులో ఏముంది? అదీ వస్తుంది, పోతుంది— ఈ రోజులా.

'బియ్యం తీసుకురావాలిట!' అది కన్న తల్లి కోరిక. తాగుబోతు భర్తకు కూడు వండి పడేయాలని ఒక సుమంగళి తాపత్రయం. తన జననానికి కారకుడు తన తండ్రి. అయితే? మృగంలా బ్రతుకుతున్న తండ్రిని చూస్తేనే లలితకు రోత.

కడుపులో ఆకలి మంట. ఏదో రగులుతున్నది మరొక విధమైన మంట. ముందుకు అడుగు వేయబోతున్న లలితకు భవిష్యత్తు తలుచుకుంటూ ఉంటే అడుగు వెనక్కు వేయాలనిపిస్తున్నది. కానీ, శరీరంలో ప్రాణం ఉన్నంతకాలమూ జీవితంలో అడుగు ముందుకు వేస్తూనే ఉండాలి. తప్పదు.

శ్రమ దానం

చిత్రం— డి. వి. సురేందర్ (జగిత్యాల)




భుజానికి సంచి తగిలించుకుని, అయిష్టం గానే గుమ్మం దాటుకుని బాహ్య ప్రపంచం లోకి అడుగు పెట్టింది లలిత. పక్కనే ఉన్న మరుగు దొడ్డి సుస్వాగతం పలుకు తూంటే తనలో తాను పిచ్చిగా నవ్వు కుంది లలిత.

రాఘవరావుగారి మందుల కొట్టుకు శ్మశానం దాటుకుని అడ్డదారి మీదుగా వెళితే మైలు దూరం మాత్రమే. స్టేషన్ పక్కనే ఉంది ఆయన మందుల షాపు.

రాఘవరావుగారితో పనిచేయడం అనేక తియ్యటి నరకం. ఆయన వయసు ఏభై పైబడింది. బట్టతల మట్టా నెరిసిపోయిన వెంట్రుకలు. ఆయన భార్య [illegible]తో మంచాన [illegible]. ఆయనకు ఎంతమంది పిల్లలో కూడా లలితకు తెలియదు.

రాఘవరావుగారు కళ్ళజోడు లోంచి లలితను అదోలా చూస్తారు. టైపు కొడుతూ ఉంటే వెనక నుంచి వంగి ఒళ్ళు రాసుకునేలా మాట్లాడతారు. లలితకు చీదరించుకుని కొట్టాలని [illegible] అనిపిస్తుంది. కానీ, మామూలుకంటే ఎక్కువ డబ్బులు ఇస్తారు రాఘవరావుగారు. మధ్యాహ్నం కడుపు నిండా టిఫిన్ తెప్పించి పెడతారు. పోయినసారి పని చేసి పెట్టినందుకు



మృత్యువు. ఈ మృత్యువు తరవాత ఆత్మకు మిగిలేది మనశ్శాంతియేనా? దీర్ఘ నిద్రలో మానవుడికి ఎటువంటి బాధలూ, కోరికలూ లేకపోతే బ్రతుకు మీద ఎందు కింత తీపి? బ్రతకడానికి ఎందు కీ విశ్వప్రయత్నం? చావుకు అనంతరం నరక మనేది ఉన్నదా? లలిత ఆలోచనలు ఎన్నో మలుపులు తిరుగుతూంటే రాఘవరావుగారి మందులకొట్టు చేరుకుంది.

లలితను చూస్తూనే ఉబ్బి తబ్బిబ్బు అయిపోయారు రాఘవరావుగారు.

“వచ్చావా, లలితా! ఈ కనకాంబరం రంగు చీరెలో ఎంత బాగున్నావు! అదేమిటి, తెల్ల జాకెట్టు వేసుకున్నావు? అదే రంగు బ్లౌజు లేదా?” అంటూ లలితను పరీక్షగా చూస్తూ అన్నారు.

‘ఈ బట్టతల ముసలాడికి మాచింగ్ కూడా తెలుసు కాబోలు!’ అని మనసులోనే అనుకుంటూ తియ్యగా నవ్వింది లలిత.

“అదేమిటి, లలితా? కళ్ళు ఎర్రగా ఉన్నాయే?” అంటూ అక్కరతో అడిగారు రాఘవరావుగారు.

‘ఈ సమాజాన్ని చూస్తుంటే కళ్ళు ఎర్రగా ఉండక ఇంకెలా ఉంటాయి!’ అనాలనిపించింది లలితకు. దానికి బదులు “రాత్రి నిద్ర పట్టలేదండి” అంటూ శాంతంగా జవాబు ఇచ్చింది లలిత.

“అయ్యో, పాపం! పోనీలే, రాత్రికి ఒక నిద్రమాత్ర వేసుకుందువు కానీలే!” అంటూ గబగబా బీరువా తెరిచి పచ్చ సీసాలోంచి ఒక మాత్ర తీసి లలిత చేతిలో పెట్టారు రాఘవరావుగారు.

“రాత్రి పడుకునే ముందు వేసుకో. పర్సు లేదూ? అందులో జాగ్రత్తగా పెట్టుకో! కాఫీ తెప్పించనా?” అంటూ అడిగారు.

అరచేతిలో మెరుస్తున్న తెల్ల మాత్ర కేసి దీర్ఘంగా చూసింది లలిత.

“ఇది వేసుకుంటే నిజంగా నిద్ర వస్తుందా, సార్?” అంటూ అడిగింది లలిత.

“ఇది ఎక్కువగా వేసుకుంటే మళ్ళీ లేవడం అంటూ ఉండదు!” నవ్వారు రాఘవరావుగారు.

దీర్ఘనిద్ర! బీరువాలో ఉన్న పచ్చసీసా కేసి పిచ్చి పిచ్చిగా చూసింది లలిత.


ఆ రోజు మందుల కొట్లో పని చేస్తున్నంతసేపూ లలిత మెదడులో ఒకటే ఆలోచన.

మనిషి మృగంలా జీవించే కన్నా దీర్ఘ నిద్ర పోవడం సులువైన మార్గం అనుకున్నది.

ఆ రాత్రి లలిత ఇల్లు చేరుకునేసరికి ఇల్లంతా శుభ్రం చేసి, లలిత క్రిందటి రాత్రి తెచ్చిన సామగ్రితో విందు భోజనం తయారుచేసి పెడుతున్నది శారదమ్మ.

లలిత మెదలకుండా వచ్చి కూర్చుంటే శారదమ్మే కల్పించుకుని మాట్లాడింది.

“మీ నాన్నగారు తాగుడు మానేస్తానని రాత్రి మాట ఇచ్చారు. ఇంక మీదట పోలీసులా, అదీ ఇదీ అంటూ వాగి ఆయన్ని భయపెట్టబాక.”

INNOVATION/BLD/TEL/04

లలిత శారదమ్మకు ఏటువంటి బదులూ చెప్పలేదు.

"సంతోషంగా లేదూ? ఈ వేళ ఆయనతో గౌరవంగా మాట్లాడు" అన్నది శారదమ్మ.

"అందుకేనా ఈ విందు భోజనం?" అంటూ అడగకుండా ఉండలేకపోయింది లలిత.

"అమ్మవారికి మొక్కుకుని వచ్చాను. ఇరుగు పొరుగులకు పసుపు కుంకుమ కూడా పంచిపెట్టాను" అన్నది శారదమ్మ సంతోషంతో.

"ఈ పసుపు కుంకుమ ఊరంతా పంచి పెట్టి వస్తే ఇంకా బాగుండేది. ఈ రాత్రికూడా ఉపవాసం ఉండి ఉంటే అమ్మవారు నిన్ను కటాక్షించి సుమంగళిగా వైకుంఠం తీసుకువెళ్ళేది! ఇలాంటి తెలివి తక్కువ పనులు చేయవద్దని ఎన్నిసార్లు చెప్పాను?" అంటూ రెచ్చిపోతూ అరిచింది లలిత.

"శుభం జరగాలని అమ్మవారికి నేను మొక్కుకుంటే శకున పక్షిలా ఎందుకే మాట్లాడతావు? నిన్ను దేవుడు క్షమించడు, లలితా! ఆడదానికి అంత అహంకారం పనికిరాదు" అన్నది శారదమ్మ కోపంగా.

ఇంతలో తలుపు దబదబ బాదుతూ [illegible] ఊపులో గట్టిగా అరుస్తున్న నారాయణ కంఠం వినిపించి వెలవెలాపోయింది శారదమ్మ.

"నిన్న కొన్న కొబ్బరికాయకు పీచు లేదని 50 పైసలకే ఇచ్చాడమ్మా. కొబ్బరి పచ్చడి తిని చాలా రోజులైందని తెచ్చాను. దాన్ని తీసుకెళ్ళి అమ్మవారికి కొట్టి వచ్చావు. పీచు లేని కొబ్బరికాయ దేవుళ్ళకు కొట్టకూడదని తెలిసీ తప్పు చేశావు. అందుకే, అమ్మా, శాపం ఇంకా వదల లేదు!" అంటూ లలిత గట్టిగా నవ్వింది.

శారదమ్మ లేచి వెళ్ళి తలుపు తీయబోయింది.

"అమ్మా! ఆఖరిసారిగా చెబుతున్నాను! తలుపు తీయకు! మృగాల్లా బ్రతికేవాళ్ళు రోడ్డు మీద దొర్లడానికే అర్హులు. వాళ్ళకు దూరంగా వెళ్ళిపోవడమే మనకు శ్రేయస్కరం!" అన్నది లలిత.

"లలితా! నా ఒంట్లో ప్రాణం ఉండగా అది జరగని పని" అన్నది శారదమ్మ తలుపు తీస్తూ.

ఇంట్లోకి అడుగు పెట్టిన నారాయణ లలితను చూస్తూనే పిల్లిలా అయిపోయాడు. ఊగిపోతూ నడుస్తూ, "అన్నం పెట్టు" అంటూ చాప లాక్కుని చతికిలపడ్డాడు. కంచం లాక్కుని అవురు, అవురుమని తిని కంచంలోనే చేయి కడుక్కుని లేచి వెళ్ళి నులకమంచం ఎక్కాడు నారాయణ.

"నువ్వుకూడా తిను" అన్నది శారదమ్మ తల వంచుకుని.

"మన కేమన్నా మిగిల్చాడా?" అన్నది లలిత, చట్టిలో ఎక్కువ అన్నం మిగిలి ఉండకపోవడం చూచి.

అక్కడ కూర్చో బుద్ధికాలేదు లలితకు. చాప తీసుకుని వసారాలోకి వెళ్ళిపోయింది.

లలితలో సహనం పూర్తిగా నశించిపోయింది. తన జీవితానికి పరిష్కార మార్గమంటూ ఒకటి కనుపించి తీరాలి. జీవితాన్ని ఇలా పొడిగించుకుంటూ పోతే ప్రయోజనం లేదు. జీవితం పరిదిద్దుకోలేని వారు, మూఢ నమ్మకాలతో బ్రతికేవారు, మృగాల్లా జీవించేవారు బ్రతకడానికి వీల్లేదని తీర్మానించుకుంది లలిత.

మరునాడు రాఘవరావుగారి కొట్టుకు వెళుతుంటే దారిలో డాక్టర్ గారి కంపౌండర్ దాదా కనుపించాడు.

"లలితమ్మా! బాగున్నావా?" అంటూ పలకరించాడు.

"ఆఁ! బాగానే ఉన్నాను. ఏమిటి, ఇటుగా వచ్చావు? కేసుందా?" అని అడిగింది లలిత.

"డాక్టరుగారి ముసలి కుక్క చాలా బాధపడుతూ ఉంటే మత్తు మందు ఇప్పించారు. తెల్లవారాక దాని ప్రాణం పోయింది. తీసుకువెళ్ళి పాతిపెట్టి వచ్చాను" అన్నాడు దాదా.

"ఈ నోరులేని జీవాలను ఇలా చంపితే పాపం కాదా, దాదా?"

"పాపం! అది పది రోజులుగా [illegible], బాధ పడ్డది. ఇదే మంచి మార్గం [illegible] [illegible]" అన్నాడు దాదా.

"[illegible]!" అంటూ [illegible].

'మనుష్యులు కూడా బ్రతకలేక బ్రతుకుతుంటే మత్తుమందు ఇవ్వొచ్చుగా?' వెర్రిగా తనలో తాను అనుకొంది లలిత. అప్పటికే లలిత గుండెలో రగులుతున్నది అగ్ని పర్వతం. అది ఒక్కసారి పగిలినట్లైంది.

లలిత కొట్టులోకి ప్రవేశించినప్పుడు ఎదురుగా నిలబడి తనను పలకరిస్తున్న రాఘవరావుని కూడా గుర్తుపట్టనట్లుంది ఆమె చూపు.

"ఏమిటి, లలితా, అంత పరధ్యాన్నం?" అంటూ ఆయన భుజంమీద చేయి వేసి పలకరించాడు.

ఆయన భుజంమీద వేసిన చేతిలోంచి లలిత శరీరంలో ఏదో విషం ప్రవహించినట్లు అయింది.

"నేనంటే మీకు చాలా ఇష్టం కదండీ?" అన్నది ఒక్కసారి.

"లలితా!" అంటూ రాఘవరావుగారు చేతి వేళ్ళు లలిత భుజంలోకి గట్టిగా నొక్కారు.

"మీ ఆవిడ పది సంవత్సరాలుగా జబ్బుగా ఉంది కదా? ఆవిడ చచ్చిపోవాలని మీకు అనిపించలేదా, సార్?"

లలిత వేసిన ప్రశ్నకు ఎలక్ట్రిక్ షాక్ తగిలినట్లు ఆమెకు దూరంగా తప్పి నిలబడ్డారు రాఘవరావుగారు.

"ఆఁ. అది కాదు, సార్! ఆవిడ చచ్చిపోయి ఉంటే ... మరో పెళ్ళి చేసుకోవచ్చు" అన్నది లలిత, రాఘవరావుగారి ముఖంలోకి అదోలా చూస్తూ.

రాఘవరావుగారికి ఎందుకో వణుకు పుట్టుకు వచ్చింది.

"నిద్రమాత్రలు ఇచ్చి ఉంటే ... ఎంతలోకి దీర్ఘ నిద్ర, సార్!" అన్నది లలిత.

"ల ... లలితా!" ఆయన గొంతు బొంగురు పోయి నోటి వెంట మాటలు పెకిలి రాలేదు.

"హుఁ! ఎంతో కష్టపడి ఊపిరి పీలుస్తున్న వాళ్ళా, మృగాల్లా బ్రతుకుతున్న వాళ్ళా, జీవితం సరిదిద్దుకోలేని వాళ్ళు బ్రతికి ప్రయోజనం ఏమిటి, సార్? దీర్ఘనిద్రలో ఉన్న మనశ్శాంతి..."

లలిత మాటలు పూర్తికాకుండానే— "శివ శివా!" అంటూ అరుస్తూ, చెంపలు వేసుకుని దండకం చదవడం మొదలు పెట్టారు రాఘవరావుగారు.

"లలితా! నా ఎదుట ఎప్పుడూ ఇలా మాట్లాడకు. ఇది మహా పాపం! శ్రీ వెంకటేశ్వరస్వామి పటానికి దణ్ణం పెట్టుకుని లెంపలు వేసుకో" అన్నారు రాఘవరావుగారు, కాస్సేపటికి తేరుకుని.

'అయితే, మీరు నా కేసి ప్రతి రోజూ చూచే చూపులుమాత్రం పాపంకదా?' అని ఆయన్ని నిలదీసి అడగాలనిపించింది లలితకు. 'మీదంతా కపట నాటకం, సార్! ఈ సంఘంలో బ్రతుకుతున్న మీలాంటి పెద్ద మనుష్యులంతా వంచకులు, సార్! నిజం చెప్పండి — మీ భార్యకు నిద్రమాత్రలు ఇవ్వాలని ఎన్నిసార్లు మీరు అనుకుని ఉండరు? ఆమెకు ఇప్పటికి వందసార్లన్నా మీ మనస్సులో నిద్రమాత్రలు ఇచ్చి ఉంటారు. అవునా?' అంటూ ఇంకా ఏమేమో అడగా

